

నామినేషన్ దాఖలు చేసిన మల్లన్న

2 లో

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
శనివారం | 04 మే, 2024 | పేజీలు : 5

# కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

**వివిధ పార్టీలకు చెందిన 300 మంది నాయకులు, కార్యకర్తలు మూకుమ్మడిగా కాంగ్రెస్‌లో చేరిక**

**ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా : మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి**



**ప్రజాపక్షం/సూర్యాపేట :** కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తలు కంటికి రెప్పల కాపాడుకుంటానని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి పెన్ పహాడ్ మండలం భక్తాలపురం గ్రామానికి చెందిన టిఆర్ఎస్, బిజెపితో పాటు వివిధ పార్టీలకు చెందిన 300 మంది నాయకులు, కార్యకర్తలు మూకుమ్మడిగా ఆ పార్టీలకు రాజీనామా చేసి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తూముల భుజంగరావు, మండల పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఆయన కాంగ్రెస్ పార్టీ కండువా పంపి పార్టీలో ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాలుగు తరాలుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని రాజకీయాల్లో ముందుకు సాగుతున్నామని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీతోనే గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్తున్న బిజెపి యువతను, నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. దేవుని పేరు చెప్పుకొని బిజెపి పార్టీ రాజకీయాలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం బీఆర్ఎస్ కంటే ముందే ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో అంశాన్ని లేవనెత్తానని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తే కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ ఢిల్లీకి పిలిపించి కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అవుతుందని హామీ ఇచ్చారని, ఆ హామీ ప్రకారమే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందని చెప్పారు. టిఆర్ఎస్ నాయకులు ఉద్యమాలు చేస్తే తెలంగాణ రాష్ట్రం రాలేదని కాంగ్రెస్ పార్టీ ఇస్తేనే వచ్చిందన్నారు. చెప్పిన ప్రతి హామీని అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లక్ష్యమన్నారు. ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సరత్వం రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం నిత్యం సూర్యాపేటలో ఉంటూ కాంగ్రెస్ కార్యకర్తకు అండగా నిలుస్తున్నానని అన్నారు. ఈనెల 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో భక్తాలపురం గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ ఇస్తే గ్రామాన్ని దత్తత తీసుకొని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల వేనారెడ్డి, గోదాల రంగారెడ్డి, మాజీ జడ్పీటీసీ కోటేశ్వర్ రావు, నల్లపు రామూర్తి, శేషలక్ష్మి, నెమ్మది మంగమ్మ, నాగరాణి, జానక, దూదిపాల మల్లయ్య, నెమ్మది జానకిరాముడు, దొంగ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రఘువీర్‌రెడ్డి గెలుపే లక్ష్యం : సిపిఐ



**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** ఇండియా కూటమి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి గెలుపే తమ ముందున్న లక్ష్యమని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లో రఘువీర్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రఘువీర్‌రెడ్డి గెలుపుకు విస్తృత ప్రచారం చేపడతామన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ పది సంవత్సరాల కాలంలో దేశ సంపదను బడా వ్యాపారవేత్తలకు అప్పగించిందన్నారు. ఆయన వెంట సీపీఐ మండల కార్యదర్శులు ఎండి.సయ్యద్, ధీరావత్ లింగానాయక్, జిల్లా యాదగిరి, రైతు సంఘం నాయకులు బిల్లా కనకయ్య, వలపట్ల వెంకన్న, రామలింగం, దాసర్ల దుర్గమ్మ, బంటు రాజేశ్వరి, ఎస్కె షమీం, వెంకటయ్య, రాములు, శాంతమ్మ, ఉదయ్, వెన్నెల తదితరులు ఉన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ ఓట్ల ప్రక్రియ ప్రారంభం



**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** మిర్యాలగూడలో నియోజకవర్గంలో ఫెసిలిటేట్ సెంటర్‌లో పోస్టల్ బ్యాలెట్ వేయడానికి దరఖాస్తు పెట్టుకున పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు ఓటు వేసే ప్రక్రియ శుక్రవారం ప్రారంభమైంది. మిర్యాలగూడ నియోజకవర్గం ఇతర నియోజకవర్గం ఎన్నికల అధికారులు, సిబ్బంది శుక్రవారం నుంచి ఈనెల 8 వరకు కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు తమ పోస్టల్ బ్యాలెట్ ఓటు వినియోగించుకోవాలని ఓటింగ్‌ను పరిశీలించిన ఆర్డీవో శ్రీనివాస్‌రావు కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్లు హరిబాబు శ్రీనివాస్‌శర్మ, ఎంఈవో బాలాజీనాయక్, మాస్టర్ ట్రైనర్ బాలు తదితరులు ఉన్నారు.

# స్వాతంత్ర్య ఉద్యమంలో ఎఐవైఎఫ్ కీలక పాత్ర



ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు

**ప్రజాపక్షం/నేరేడుచర్ల :** భారత స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలో అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్)ది కీలక పాత్ర ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు అన్నారు.ఏఐవైఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పట్టణంలో ఏఐవైఎఫ్ జెండాను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1947 కు పూర్వం దేశంలో ఉన్న యువతకు ఒక సంఘం కావాలని మేధావులు ఆలోచించి తీర్చిదిద్దిన సంఘమే ఏఐవైఎఫ్ అని అన్నారు. నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో అసువులు బాసిన ఐదువేల మందిలో అత్యధిక భాగం యువజనులే ఆత్మబలిదానం చేశారని, త్యాగధనుల పునాదుల మీదనే యువజన సమాఖ్య నిర్మించ బడిం దన్నారు.నాటి విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని ఏఐవైఎఫ్ చేసిన అసమాన పోరాట చరిత్రలో లిఖించబడిందని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయకుండా నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో నిరుద్యోగ యువతను మోసం చేసిన ఎన్డీయే ప్రభుత్వాన్ని గద్దెదించి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని యువతను కోరారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు శిలోజు సురేంద్ర చారి, చిలకరాజు జయంత్, మచ్చ వరుణ్, మచ్చ రాకేష్, యూనిస్, షేక్ కరీ, పుల్లయ్య, సైదాచారి, పెద్దోజు గోపి, శిరసన గండ్ల సతీష్, నరసింహాచారి, లక్ష్మయ్య, నవీన్ పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయం

**ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**



**ప్రజాపక్షం/యాదాద్రి :** తీన్మార్ మల్లన్న ఒక వ్యక్తి కాదని అసాధారణ శక్తి అని యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి ఆశీస్సులతో వారి గెలుపు ఖాయమని ప్రభుత్వ విప్, ఆలేరు ఎంఎల్‌ఏ బీర్ల అయిలయ్య అన్నారు. వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న నామినేషన్ దాఖలులో భాగంగా శుక్రవారం యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను అత్యధిగా మెజార్టీ తో గెలిపించాలని నల్లగొండలో నామినేషన్ వేయడానికి ఆలేరు నియోజకవర్గం నుండి భారీ కాన్వాయ్ తో బయలు దేరుతున్నామని చెప్పారు. జర్నలిస్టుగా ప్రజలకోసం తన గళం విప్పి నియంతృత్వ కేసీఆర్ పై అలుపెరుగని పోరాటం చేసిన మల్లన్నను గెలిపించాలని కోరారు.ఎంఎల్సీ ఎన్నికలో మేధావులు,విద్యార్థులు, పట్టభద్రులు వేసే ఓట్లు ఆలోచించి మల్లన్న కు మద్దతు ఇవ్వాలని కోరారు.

## ఎంపిగా చామలను గెలిపించండి

**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఏపీ లింగోటం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఓటర్లను అభ్యర్థించారు. శుక్రవారం మండలం పరిధిలోని ఏపీ లింగోటం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గ్రామంలోని వాడ వాడాలా తిరుగుతూ చేయి గుర్తుకు ఓటు వేసి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపించాల్సిందిగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ లింగోటం గ్రామ మాజీ సర్పంచ్ నూకల శంకర్, దేవస్థాన మాజీ డైరెక్టర్ గడ్డం పశు పతి,, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన మల్లన్న

**ప్రజాపక్షం/నల్లగొండ :** నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ శాసన మండలి ఉప ఎన్నిక స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న నామినేషన్ దాఖలు చేశారు. రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో పాటు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎంఎల్ఏలు వేముల వీరేశం, బిఎల్ఆర్‌లతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. అదే విధంగా స్వతంత్ర అభ్యర్థులు మాదవపెద్ది వెంకట రెడ్డి, చాకలి చంద్రశేఖర్, అలియన్స్ డెమోక్రటిక్ రీఫార్మ్స్ పార్టీ అభ్యర్థి ఈడ శేషగిరిరావు, తెలంగాణ సకల జనుల పార్టీ నంది పాట జానయ్యలు తమ నామినేషన్లు నల్లగొండ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ములుగు జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి సిహెచ్ మహేందర్ జి కి సమర్పించారు.

## అతుల్‌కుమార్ మృతిపట్ల సిపిఐ సంతాపం

**ప్రజాపక్షం/దేవరకొండ :** సిపిఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ అతుల్‌కుమార్ అంజన్ మృతి పట్ల శుక్రవారం సిపిఐ దేవరకొండలోని సిపిఐ పల్లా పర్వత్‌రెడ్డి భవన్‌లో అతుల్‌కుమార్ అంజన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమం నుండి ఎదిగిన నాయకుడు, మంచి వక్త అతుల్‌కుమార్ అంజన్ మృతి పార్టీకి తీరని లోటు అని అన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మైనోద్దీన్, జిల్లా సమితి సభ్యులు తూం బుచ్చిరెడ్డి, గుమ్మకొండ శేఖర్, రంగారెడ్డి, వెంకటేశ్వరరావు కనకాచారి, రామస్వామి, వెంకటయ్య, విజేందర్‌రెడ్డి, ఆంజనేయులు, మండల కార్యదర్శులు హుస్సేన్, యాదయ్య పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ఓటర్లకు ఫెసిలిటేషన్ కేంద్రాల ఏర్పాటు

**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ :** ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులందరూ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన పిలుపునిచ్చారు. పార్లమెంటు ఎన్నికలలో భాగంగా ఎన్నికల విధులకు నియమించబడిన ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కోసం జిల్లాలో 6 ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. శుక్రవారం ఆమె దేవరకొండ, నిడమనూరు లలో ఏర్పాటుచేసిన ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలను తనిఖీ చేసి అక్కడ పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్న ఉద్యోగుల సంఖ్య, ఏర్పాట్లు, ఇతర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అత్యవసర సేవలు అందించే ఉద్యోగులు, ఎన్నికల విధులుకై నియమించబడిన ఉద్యోగులు ఓటు వేసేందుకు నల్గొండ జిల్లాలో ఆరు ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేవరకొండలో ఎం కె ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, నిడమనూరులో తెలంగాణ మోడల్ స్కూల్, మిర్యాలగూడలో కేఎన్ఎం గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, నల్గొండలో కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి మెమోరియల్ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, చండూరులో జడ్పీహెచ్ఎస్, నకిరేకల్ లో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని వెల్లడించారు. ఈ నెల 3 వ తేదీ నుండి 8వ తేదీ వరకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఎంఎల్ఏ పదవికి రాజీనామాకు సిద్ధమా..?



**ప్రజాపక్షం/సూర్యాపేట :** పార్లమెంట్ ఎన్నికల్లో సూర్యాపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీరారెడ్డికి అత్యధిక మెజార్టీ ఓట్లు వస్తాయని ఇందుకు బాధ్యత వహించి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధమా అని జగదీష్ రెడ్డికి మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ రాంరెడ్డి దామోదర్ రెడ్డి సవాల్ విసిరారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 1,8,9,12,13,14 వార్డులతో రఘువీరారెడ్డి గెలుపును ఆకాంక్షిస్తూ రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తాను సాంకేతికంగా ఓడిపోయాయని కాని నైతికంగా గెలుపు నాదేనని చెప్పారు. గత పది సంత్సరాలుగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అభివృద్ధి ముసుగులో అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తమ ఇంటి తలుపులు 24 గంటలు తెరిచే ఉంటాయని చెప్పారు. తనతో పాటు తన కుమారుడు సర్వోత్తంరెడ్డి కూడా నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మ్యానిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఇప్పటికే ఐదు గ్యారంటీలు అమలు అయ్యాయని, ఎన్నికలు పూర్తి అయిన వెంటనే రైతురుణమాఫి చేస్తామన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి పనులే కనబడుతున్నాయని బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి ఏమిటో జగదీష్ రెడ్డి ప్రజలకు చెప్పాలన్నారు. చెరువుల సుందరీకరణ పేరుతో కోట్ల రూపాయలు దుర్వినియోగం అయ్యాన్నారు. పేదలకు తమ ప్రభుత్వం 15వేల ఇండ్లు కట్టిస్తే బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ళ పాలనలో ఎంతమందికి డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇచ్చారో అందరికి తెలిసిందేనన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, నాయకులు కొండపల్లి దిలీప్ రెడ్డి, శనగాని రాంబాబు గౌడ్, గండూరి రమేష్, కౌన్సిలర్లు బచ్చలకూరి శ్రీనివాస్, ఎలిమినేటి అభినయ్, బైరు శైలేందర్, అనంతుల యాదగిరి, వేములకొండ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు వేసవి జాగ్రత్తలు పాటించాలి

**ప్రజాపక్షం/యాదాద్రి భువనగిరి :** వేసవి కాలంలో వడదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా వైద్యాధికారి డాక్టర్ వై.పాపారావు అన్నారు. అత్యధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో శుక్రవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ వేసవి కాలంలో అధిక సమయం ఎండలో తిరుగడం వలన మనుషులు వడదెబ్బకు గురి అవుతారని, శరీరంలో నీరు మరియు ఖనిజ లవణములు కోల్పోయి డీహైడ్రేషన్‌తో వడదెబ్బ తగిలే అవకాశం ఉందని అన్నారు. వడదెబ్బ తగిలితే ఒకేసారి తీవ్రమైన జ్వరం వచ్చి తలనొప్పి, తలతిప్పటం, వికారము, వాంతులు అయ్యే అవకాశం ఉందని వివరించారు. అంతేకాకుండా విపరీతమైన చెమటలు పట్టి చర్మము పొడిగా మారడం, తికమకపడటం మూర్ఛపోవడం జరుగుతుందని కొన్ని సమయాలలో ఒకటి లేక రెండు సార్లు నీళ్ల విరేచనాలు అవుతాయని అన్నారు. అంతేకాకుండా నాడి బలహీనముగా కొట్టుకోవడం జరుగుతుందని, బిపి తగ్గి దాహంతో నాలుక పిడుచు కట్టడం, శరీరానికి కావసిన నీరు తగినంత లభించక గుండె, మూత్రపిండాలు తమ పనులు నిర్వర్తించక మనిషి ప్రాణాలు పోయే అవకాశం ఉందని అన్నారు. వృద్ధులు, చిన్న పిల్లలు ఎక్కువగా వడదెబ్బకు గురి అయ్యే అవకాశం ఉన్నదని ప్రజలు జాగ్రత్తలను తీసుకోవాలని సూచించారు. ఎక్కువ సమయం ఎండలో గడపరాదని, వ్యవసాయ దారులు, వ్యవసాయ కూలీలు, ఎండలో పని చేసే వారు ఉదయం 10 గంటలలోగా సాయత్రం 4 గంటల తరువాత పని చేసుకొనేలా షెడ్యూల్ నిర్ణయించుకోవాలన్నారు. ఒక వేళ ఎండలో పనిచేయాల్సి వస్తే ప్రతి గంటకు చల్లని నీరు త్రాగాలని, తల భాగం తగిన రక్షణ కై గుడ్డ లేదా టోపి పెట్టుకొని కాపాడుకోవాలని చెప్పారు. ఆసుపత్రులలో లభించే ఓఆర్ఎస్ ద్రావణం లేదా నిమ్మకాయ రసం, కొబ్బరి నీళ్ళు, మజ్జిగ త్రాగాలని చెప్పారు. వడదెబ్బ తగిలిన వ్యక్తిని వెంటనే చల్లని ప్రదేశానికి తరలించి గాలి, వెలుతురు బాగా తగిలేలా చూసి 108కు ఫోన్ చేస్తే సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తారని పేర్కొన్నారు.



## భారీ మెజారిటీతో రఘువీర్ గెలుపు : ఎంఎల్ఏ జైవీర్



**ప్రజాపక్షం/ హాలియా :** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ పార్లమెంట్ నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కుందూరు రఘువీర్ రెడ్డి దేశంలోనే అత్యధిక మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా అనుముల మండలంలోని హాజారి గూడెం నాయుడుపాలెం గ్రామాల్లో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు వచ్చిన నాలుగు నెలల్లోనే ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసిందని తెలిపారు. ఇందులో భాగంగా గృహ జ్యోతి పథకం మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం తదితర పథకాలు చరిత్రలో నిలిచిపోతాయని పేర్కొన్నారు. వచ్చే ఐదేళ్లలో నాగార్జునసాగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని హామీ ఇచ్చారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ పాలనలో అవినీతిమయంగా మారిందని కార్యకర్తలను విస్మరించారని విమర్శించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి హాలియా మున్సిపల్ చైర్మన్ ఎడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి ఎంపిటిసిల ఎంపీటీసీల ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు రావుల రాంబాబు వైస్ ఎంపీపీ మాలే అరుణా సత్యనారాయణ రెడ్డి, రిక్కల కొండారెడ్డి, చెరుపల్లి ముత్యాలు, చల్లా మట్టారెడ్డి ,వద్దిరెడ్డి శ్రీనివాసరెడ్డి ,నాగేంద్ర శ్రీనివాస్ రెడ్డి, మన్మథ రెడ్డి ఆయా గ్రామాల కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## యశోధ పౌండేషన్ ఆధ్వర్యంలో ఉపాధిహామీ కూలీలకు మజ్జిగ పంపిణీ

**ప్రజాపక్షం/మునగాల :** అన్నిసేవల కన్న వేసవి కాలంలో ప్రజలకు తీర్చే దాహర్తి గొప్పదని యశోధ పౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నరాల రుక్మారావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో దాత చల్లా గురవయ్య అందించిన మజ్జిగను ఉపాధిహామీ కూలీలకు, ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యశోధ పౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టేందుకు శ్రీకారం చుట్టామని అన్నారు. ప్రతిరోజు చల్లని మంచినీటితో పాటు వారంలో నాలుగు రోజులు ప్రజలకు మజ్జిగ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్లా గురవయ్య, డాక్టర్ గొలి పూర్ణశంకర్, ఎస్‌కె రంజాన్, శ్రీను, గాలిమిషన్ సత్యం, సురేష్‌నాయక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చామల గెలుపు ఖాయం

**ప్రజాపక్షం/ఆలేరు :** భువనగిరి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయమని ఓబిసి రాష్ట్ర నెంబర్ ఎగిడి శ్రీశైలం అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణ కేంద్రంలో పోచమ్మ గుడి ఆవరణంలో ఏర్పాటు చేసిన ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు ఎజాస్, మల్లెల శ్రీకాంత్, మాజీ ఎంపిటిసి జై నుద్దీన్, నాయకులు బొంతపల్లి మధు, మాజీ ఎంపిటిసి యాదగిరి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్‌కు తరలిన కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎంఎల్‌సి కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న నామినేషన్‌కు మండల కేంద్రం నుండి శుక్రవారం కాంగ్రెస్ నాయకులు భారీగా తరలివెళ్ళారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను పట్టభద్రులు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు మల్లన్న గెలుపు కొరకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న కమిటి నియోజకవర్గ ఇంచార్జీ నాగటి హరీష్, క్యూ న్యూస్ ఇంచార్జీ అడెపు సతీష్, ఎస్సి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు సురేష్, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, పెద్దిశెట్టి సుధాకర్, నందీశ్వర్‌స్వామి, నీలం శ్రీనివాస్‌యాదవ్, ఏకుల అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సెల్‌ఫోన్ల అప్పగింత

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** వివిధ సందర్భాలలో సెల్ ఫోన్లు పోగొట్టుకొని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బాధితులు దుండిగళ్ళ వెంకటేశ్వర్లు, ధీరావత్ భారతీబాయిలకు శుక్రవారం పోలీసులు సెల్ ఫోన్లను తిరిగి అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఇటీవల వచ్చిన సిఈఐఆర్ యాప్ ద్వారా పోగొట్టుకున్న సెల్ ఫోన్లను ఎక్కడ ఉన్నాయో గుర్తించి వారి వద్ద నుండి రికవరీ చేసి బాధితులకు తిరిగి అప్పగిస్తున్నామని అన్నారు. ఇప్పటి వరకు మండల పరిధిలో సుమారు 40 సెల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అప్పగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది హేమునాయక్, బాధితులు తదితరులు పాల్గొన్నారు.

## ఇవిఎం గోడౌన్ పరిశీలన



**ప్రజాపక్షం/కోదాడ :** ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల వద్ద గట్టి భద్రత నిరంతరం ఉండాలని నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల కేంద్ర పరిశీలకులు మనోజ్‌కుమార్ మాణిక్‌రావు సూర్యవంశం అన్నారు. శుక్రవారం పట్టణంలోని బాలాజీనగర్‌లో గోదాముల్లో భద్రపర్చిన ఈవీఎంలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అసెంబ్లీ సెగ్మెంట్ చేరిన కంట్రోల్, బ్యాలెట్ యూనిట్లు, వివిప్యాట్‌ల గురించి ఆర్డీవోను అడిగి వివరాలు తెలుసుకున్నారు. కమిషనింగ్ పూర్తి చేసి ఎన్నికలకు సిద్దంగా ఉండాలన్నారు.

## వేసవి కబడ్డి శిక్షణ శిబిరం ప్రారంభం

**ప్రజాపక్షం/నూతనకల్ :** విద్యార్థులు, చిన్నారులు ఉచిత వేసవి కబడ్డి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని శిక్షకులు జలగం మల్లికార్జున్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఎర్రపహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేసవి కబడ్డి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉయ్యాల ప్రసాద్, ఎనుగతల చంద్రయ్య, సీనియర్ క్రీడాకారులు గుండా వీరన్న, అనంతుల మధు, విజయ్, మనోజ్, సురేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుమార్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు మండలం గొలనుకొండ గ్రామానికి చెందిన బీర్ల యువసేన మండల అధ్యక్షులు లగ్గాని కుమార్ జన్మదిన వేడుకలను ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బాకీ లక్ష్మి రామల్లయ్య, సోషల్ మీడియా కన్వీనర్ ఒంగల శ్రీనివాస్, ఫౌండేషన్ సభ్యులు భీమగాని శ్రీనివాస్, ఓబిసి మండల అధ్యక్షులు బందారపు మధు, నాయకులు తండా ఉప్పలయ్య, కొలనుపాక సత్యనారాయణ, మధు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## శుభకార్యంలో విద్యాసాగర్‌రావు, బిఆర్‌ఎస్ నాయకులు



**ప్రజాపక్షం/చింతపల్లి :** మండల పరిధిలోని ఘడాయగౌరారం గ్రామానికి చెందిన గండికోట అలివేలు, వెంకటయ్య దంపతుల కుమార్తె, కుమారుల నూతన పట్టు వస్త్రలంకరణ కార్యక్రమం శుక్రవారం మండల కేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ జిల్లా నాయకులు ఉజ్జిని విద్యాసాగర్‌వు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరికుప్పల వెంకట్రాములు, సిపిఐ గ్రామశాఖ కార్యదర్శి ఉజ్జిని అంజల్‌రావ్, రాజశేఖర్, పాపయ్య, ఆంజనేయులు, రామకృష్ణ, రమేష్, శివ, శేఖర్, నర్సింహ్మా, శివ, యాదయ్య, జంగయ్య, సతీష్, రమేష్, లింగం, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రఘువీర్‌రెడ్డి గెలుపు కోసం కమ్యూనిస్టులు పనిచేయాలి



**ప్రజాపక్షం/గరిడేపల్లి :** ఇండియా కూటమిలో భాగస్వాములుగా ఉన్న కమ్యూనిస్టులు నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి గెలుపు కోసం పనిచేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజన్ రెడ్డి అన్నారు. ఎంపి అభ్యర్థి రఘువీర్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం మండల కేంద్రంలోని ఎం.ఎస్ భవన్‌లో సిపిఎం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి, బిఆర్‌ఎస్ పార్టీలు ప్రజల సమస్యలను పరిష్కరించకుండా వేల కోట్ల అప్పులు చేశారన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్, యానాల సోమయ్య, అంబటి భిక్షం, నందిపాటి మట్టయ్య,బొల్లేపల్లి శ్రీనివాస్,పటాన్,మైబెల్లి, మీసాల మట్టయ్య, బొమ్మకంటి వెంకయ్య, జిలకర్ర పెంటయ్య, వీరస్వామి,వెంకటప్పయ్య, ఆకుల అరవింద్ పాల్గొన్నారు.

## సుస్థిర పాలన కాంగ్రెస్‌కే సాధ్యం

**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** సుస్థిర పాలన కాంగ్రెస్‌కే సాధ్యమని అందుకు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్ర నాగునాయక్ పిలుపునిచ్చారు. పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ శుక్రవారం 17వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రఘువీర్‌రెడ్డిని గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు అవుతాయన్నారు. బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చి వేస్తుందన్నారు. అవినీతి బీఆర్‌ఎస్ పది సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని దివాలా తీయించిందన్నారు. కార్యక్రమంలో గడగోజు అశోక్, కెతావత్ జవహర్, గుడిపాడు కృష్ణ, వంశీచారి, లచ్చిరెడ్డి, భీమేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ప్రయాణికులకు బహుమతులు



**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** మిర్యాలగూడ నుంచి విజయవాడకు ప్రయాణించే మహిళ ప్రయాణీకులకు ఉచిత బహుమతులు అందచేస్తున్నట్లు డిపో మేనేజర్ బొల్లెద్దు పాల్ తెలిపారు. శుక్రవారం విజయవాడకు వెళ్లే డీలక్స్, సూపర్ లగ్జరీ బస్సుల్లో బాక్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ ఓఆర్ పెంచాలన్న సంకల్పంతో ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. జీవీ మాల్ సహకారంతో ప్రయాణీకులకు బహుబతులు అందచేయడం జరుగుతుందన్నారు. మహిళ ప్రయాణీకులు ఇచ్చిన టికెట్ వెనుక పేరు, ఊరు, సెల్ నెంబర్ రాసి అదే బస్సులో ఏర్పాటు చేసిన బాక్స్‌లో వేయాలని అన్నారు. 15రోజులకు ఒకసారి డ్రా తీసి ముగ్గురు ప్రయాణీకులకు విలువైన చీరెలు అందించడం జరుగుతుందన్నారు. మహిళ ప్రయాణీకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో భారతిభాయ్, ఎంఎస్.యాదగిరి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎండలు తగ్గాలని ప్రార్థనలు

**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** తీవ్ర రూపం దాలుస్తున్న ఎండలు తగ్గాలని సుందర్‌నగర్ సీఎస్‌టీ చర్చి ఆధ్వర్యంలో శుక్రవారం చిన్నారులు పట్టణ ప్రధాన వీదుల్లో ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజికవేత్త ధీరావత్ హన్యానాయక్, పాస్టర్ అనిల్‌లు మాట్లాడుతూ ఎండల నుంచి ప్రజలకు రక్షణ కలగాలని ఆధ్యాత్మిక కీర్తనలు, ప్రార్ధనలు, చిన్నారులు వివిధ వేషధారణలు వేసి సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టి ఆటపాటలతో ర్యాలి నిర్వహించారు కార్యక్రమంలో ఏసుదానం, సుకుమార్, రమాబాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ఖర్చులు.. చెక్కు, డిడి రూపంలో మాత్రమే చెల్లించాలి



**ప్రజాపంక్ష /నల్లగొండ టౌన్ :** పార్లమెంటు ఎన్నికల సందర్భంగా పోటీలో ఉన్న అభ్యర్థులు నామినేషన్ వేసిన రోజు నుండి ఎన్నికల ఫలితాలు వెలువడే వరకు ఎన్నికల కోసం చేసే ఖర్చును చెక్కు లేదా డిడి రూపంలో మాత్రమే చెల్లించాలని కేంద్ర ఎన్నికల సంఘం ద్వారా జిల్లాకు నియమించబడిన ఎన్నికల వ్యయ పరిశీలకులు కళ్యాణ్ కుమార్ దాస్ తెలిపారు. అలాగే ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా కొత్త బ్యాంకు ఖాతాను తెరిచి ఉండాలని తెలిపారు. ఎన్నికలలో పోటీలో ఉన్న అభ్యర్థుల ఎన్నికల ఖర్చులకు సంబంధించిన వివరాల తనిఖీలో భాగంగా శుక్రవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్ లో అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల లెక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు పూర్తి అయ్యేవరకు కేవలం పది వేయిల రూపాయల వరకు మాత్రమే నగదు ఖర్చు చేసేందుకు అవకాశం ఉందని, ఆ మొత్తం సైతం బ్యాంక్ నుండి విత్ డ్రా చేసి ఖర్చు చేయవలసి ఉంటుందని ,పదివేలకు మించి ఎట్టి పరిస్థితుల్లో నగదును ఖర్చు చేయడానికి వీలులేదని, ఖర్చు మొత్తం చెక్కులు లేదా డిడి రూపంలో చేయాలని చెప్పారు.అభ్యర్థులు తనిఖీ చేయించుకోవాలని ,లేనట్లయితే ప్రజాప్రతినిధ్య చట్టం 1951 ప్రకారం ఎన్నికలలో అనర్హత కింద పరగనించబడతారని తెలిపారు అసిస్టెంట్ ఎలక్షన్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ సురేష్, అకౌంటింగ్ టీం, పోటీలో ఉన్న అభ్యర్థులు ఉన్నారు.

### బ్యాలెట్ యూనిట్ల సప్లిమెంటరీ ర్యాండమేషన్

పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్లో బ్యాలెట్ యూనిట్ల మొదటి విడత సప్లిమెంటరీ ర్యాండమేషన్ కార్యక్రమాన్ని అన్ని పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరి చందన నిర్వహించారు.నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గానికి పోటీలో ఉన్న అభ్యర్థుల సంఖ్య ఎక్కువగా ఉన్న దృశ్య రెండు బ్యాలెట్ యూనిట్లు అవసరం ఉన్న నేపథ్యంలో ఈవీఎంల బ్యాలెట్ యూనిట్లను మొదటి విడత సప్లమెంటరీ రాండమైజేషన్ ను ఈఎంఎస్ సాఫ్ట్‌వేర్ ద్వారా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బియులను ఆయా నియోజకవర్గాల వారిగా రాండమైజేషన్ చేయడం జరిగింది. కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ , నల్లగొండ మిర్యాలగూడ, దేవరకొండ ఆర్డీవోలు , ఏఆర్వోలు ,రాజకీయ పార్టీ ల ప్రతినిధులు ఉన్నారు.

## శుభకార్యంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/చింతపల్లి :** మండలంలోని ఘడాయగౌరారం గ్రామానికి చెందిన జి. వెంకటయ్య, అలివేలు దంపతుల కుమార్తె భువనేశ్వరి, కుమారులు పవన్, వరుణ్‌ల నూతన పట్టు వస్త్రలంకరణ కార్యక్రమం శుక్రవారం మండల కేంద్రంలోని జిపి రెడ్డి గార్డెన్‌లో జరిగింది. ఈ శుభకార్యంలో కాంగ్రెస్ నాయకులు ఉజ్జిని నరెందర్‌రావు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఆయన వెంట ఎంపిటిసి స్వాతి గిరి, ఆదిరాల కృష్ణయ్య, వి సంతోష్ రావు, సైదులు, నరేష్, శేఖర్, ఐలేష్, కృష్ణయ్య, అంజయ్య, యాదయ్య, రామస్వామి, సత్తి, దస్తగిరి, ఖాజా, లింగం తదితరులు పాల్గొన్నారు.



## ఇద్దరు మంత్రులున్నా సాగునీరివ్వలే

**ప్రజాపక్షం/ సూర్యాపేట(పెన్‌పహాడ్) :** ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉన్న రైతులకు సాగునీరివ్వలేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దూపహాడ్‌లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు కారే కావాలి కేసిఆర్ సారే రావాలని అని కోరుకుంటున్నారని చెప్పారు. బిఆర్‌ఎస్ పాలనలోనే రెండు పంటలకు సంపూర్ణంగా సాగునీటి తోపాటు మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందించామన్నారు. అమలు కాని హామీలను ప్రజలకు ఇచ్చి అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీ అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నెమ్మాది భిక్షం, మండల పార్టీ అధ్యక్షులు దొంగరి యుగేందర్,ఇస్లావత్ రామచంద్రు నాయక్, బిట్టు నాగేశ్వర్ రావు, మండల బిఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, బిఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలి



**ప్రజాపక్షం/ఆలేరు :** భువనగిరి కాంగ్రెస్ పార్లమెంటు అభ్యర్థి బీర్ల ఐలయ్య ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆలేరు ఎంపీపీ గంధమల్ల అశోక్ అన్నారు. శుక్రవారం ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో గడప గడప ప్రచారం కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం శ్రీపాల్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు దీప, ప్రధాన కార్యదర్శి దూసరి మురళి, మాజీ సర్పంచ్ శంకరయ్య, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గాజుల దశరథ, మహేందర్, మస్తాన్, బిక్షపతి, వెంకటేష్, సతీష్, రంగయ్య, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్నకు శుభాకాంక్షలు తెలిపిన ఎంఎల్‌ఎ



**ప్రజాపక్షం/ఆలేరు :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా పట్టభద్రుడు ఎన్నికకు కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు శుక్రవారం నామినేషన్ దాఖలు చేస్తున్న సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ ఎన్నికల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు బీర్ల శంకర్, బీజాన భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి : మాజీ ఎంఎల్‌ఎ



**ప్రజాపక్షం/నూతనకల్ :** అసెంబ్లీ ఎన్నికల్లో మోసపూరితమైన హామీలు ఇచ్చి అధికారంలో వచ్చిన కాంగ్రెస పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్, భువనగిరి బిఆర్‌ఎస్ ఎంపి అభ్యర్థి క్యామా మల్లేష్‌లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ అమలుకాని హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన కాంగ్రెస్ తిరిగి ఆ హామీలతోనే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలను మోసం చేయాలని చూస్తుందన్నారు. తెలంగాణ అస్థిత్వం, అభివృద్ధిని కాంక్షించే బిఆర్‌ఎస్ పార్టీని గెపిలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్, జెడ్‌పి చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్, నాయకులు సాయిలు గౌడ్, జక్కి పరమేష్, గాజుల తిరుమల్ రావు, గాడుదుల రజిత లింగరాజు, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జనగర్జన ర్యాలీకి వేలాదిగా తరలిరండి

**ప్రజాపక్షం/నాంపల్లి :** నేడు సాయంత్రం 4.30 గంటలకు నాంపల్లి పట్టణ కేంద్రంలో జరిగే జన గర్జన యాత్రకు నాంపల్లి మండల నాయకుల ఆధ్వర్యంలో మండలంలోని ప్రతి గ్రామానికి చెందిన నాయకులు కార్యకర్తలు, మహిళాకార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని బస్టాండ్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీగా భువనగిరి ఎంపి అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు కొరకు ప్రతి కార్యకర్త, కాంగ్రెస్ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్‌రెడ్డి తెలిపారు.

## కోటిన్నర ఆస్తిని ప్రభుత్వానికి రాసిచ్చిన తీన్మార్ మల్లన్న



**ప్రజాపక్షం/నల్లగొండ :** నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్ట భద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న తనకున్న కోటిన్నర ఆస్థిని ప్రభుత్వానికి రాసిస్తున్నాని ప్రకటించారు. నల్లగొండ పట్టణంలోని ఏచూరి గార్డెన్‌లో జరిగిన సభలో తన ఆస్థి బాండు పేపర్లను రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ తనకున్న ఆస్థిని ప్రభుత్వానికి ఇవ్వడం జరుగుతుందని, ఈ ఎంఎల్‌సి ఎన్నికల్లో క్లీన్ చీట్‌గా పోటీ చేస్తూ రాజకీయాల్లో మార్పు తీసుకురావడం కోసం నిర్ణయం తీసుకున్నానన్నారు. తన సతీమణి ప్రభుత్వ ఉద్యోగిగా పని చేస్తున్న ఆమెకు వచ్చే జీతంతో పాటు ఎంఎల్‌సిగా గెలిస్తే తనకు వచ్చే జీతంతో జీవిస్తానని ఇప్పుడు జీరో అకౌంటుతోనే ఎన్నికల బరిలో ఉంటున్నానని, తన పదవి కాలం ముగిసిన తరువాత కూడా ఇదే స్థాయిలో ఉంటానని ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎప్పుడు ఆదేశిస్తే తన ఆస్థిని ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు.

## కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపుకె ప్రచారం



**ప్రజాపక్షం/ రామన్నపేట :** పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు కోసం పట్టణంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేయడం జరుగుతుందని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మొహమ్మద్ జమీరొద్దిన్, మాజీ సర్పంచ్ గోదాసు శిరీష పృధ్వీరాజ్, ఎంపీటీసీలు మహమ్మద్ రేహాన్, వనం హర్షిణి, నాయకులునాసర్, వెంకటేశం, రమేష్, అక్రమ్, సాల్వేరు లింగం, ఆముద లక్ష్మణ్, గురుకు శివ, కొమ్ము శేఖర్, గొలుసుల ప్రసాద్, బట్టె సంతోష్‌కుమార్, గోదా శ్రీను, మహేష్, రమేష్, శంకరయ్య, రవీంద్ర, ధృవ తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల సాధనకు ఏఐవైఎఫ్ నిరంతర పోరు



**ప్రజాపక్షం/యాదరగిరిగుట్ట :** స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనకుండా, దేశ ప్రజల మధ్య విచ్చిన్నకర వైషమ్యాలను సృష్టిస్తూ మరల అధికారంలోకి రావడానికి నీచ కుయుక్తులు పన్నుతున్న బీజేపీని త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో ఓడించాలని, విద్య, వైద్యం, ఉపాధి హక్కుల సాధనకై ఏఐవైఎఫ్ నిరంతరం పోరు సల్పిస్తుందని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) మండల ప్రధాన కార్యదర్శి కంబాల వెంకటేష్ అన్నారు. ఏఐవైఎఫ్ 65వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన యువజన సంఘ జెండాను కంబాల వెంకటేష్ ఎగురవేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సమితి సభ్యులు బబ్బూరి శ్రీధర్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో యువత పాత్ర ప్రధానమైనదని అన్నారు. యువతరంలో ప్రగతిశీల, అభ్యుదయ భావాలను, దేశభక్తి, లౌకిక ప్రజాస్వామిక ఆలోచనలను, నైతిక విలువలను, మానవత్వాన్ని పాదుకొల్పడానికి ఏఐవైఎఫ్ నిరంతరం కృషి సల్పుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు తోటకూరి శేఖర్, పాకలపాటి రాజు, పేర బోయిన మహేష్, గొప్పగాని రాజు అరుణ్, మధు తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో మైక్రో అబ్జర్వర్లు దృష్టి సారించాలి




**ప్రజాపక్షం/యాదాద్రి కలెక్టరేట్ :** క్షేత్రస్థాయిలో పోలింగ్ ప్రక్రియను నిశితంగా పరిశీలించాలని ఎన్నికల జనరల్ అబ్జర్వర్ రాబర్ట్ సింగ్ క్షేత్రిమయుమ్ మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. కలెక్టరేట్ సమావేశం మందిరంలో శుక్రవారం భువనగిరి పార్లమెంటు పరిధి లోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన 400 మంది మైక్రో అబ్జర్వర్ల అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పారదర్శకంగా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ జరిగేలా మైక్రో అబ్జర్వర్లు విధులు నిర్వహించాలని చెప్పారు. అనెగ్జర్ 28 ప్రకారం 18 అంశాలకు చెందిన వాటిపై ఎప్పటికప్పుడు నివేదికలు నేరుగా పంపాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు ఉన్నాయా లేదా పరిశీలించాలని, పోలింగ్ రోజు ఎన్నికల కమిషన్ నిర్దేశించిన విధి విధానాలు అమలు అవుతున్నాయా లేదా పరిశీలించాలని అన్నారు.మాక్ పోల్, ఇ.వి.ఎం. యంత్రాల సీల్, అభ్యర్థికి సంబంధించిన పోలింగ్ ఏజెంట్ల వివరాలు, 17ఎ రిజిస్టర్ నిర్వహణ, పోల్ పూర్తి అయ్యేంత వరకు జరిగే ప్రక్రియపై నివేదికలు ఇవ్వాలని, ఎన్నికల నిర్వహణలో అవకతవకలు జరిగితే జనరల్ అబ్జర్వర్‌కు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి మాస్టర్ ట్రైనర్స్ కదారి నర్సిరెడ్డి, హరినాథ్ రెడ్డి లు అవగాహన కల్పించారు.

## మండలంలో కాంగ్రెస్‌ను నడిపిస్తున్న జాల బ్రదర్స్



**ప్రజాపక్షం/చందంపేట :** దేవరకొండ నియోజకవర్గంలో ఉమ్మడి చందంపేట మండలం అంటేనే కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా వినికిడి కాంగ్రెస్ పార్టీలో దశాబ్ద కాలం నుండి పార్టీకి సేవలు చేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ నియోజకవర్గంలో పార్టీ అధికారంలోకి రావడానికి వారి వంతుగా ఎంతో కృషి చేసిన నాయకులు జాల నర్సింహారెడ్డి, జాల తిలక్‌రెడ్డిలు కాంగ్రెస్ పార్టీ గత పది సంవత్సరాలు అధికారంలో లేకున్నా పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ ప్రతి కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పార్టీని కాపాడుకుంటూ ఉమ్మడి చందంపేట మండలంలో జెడ్పిటిసి, ఎంపిపి కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుందంటే మండలంలో వారి చరిష్మా ఎంటో అర్థం అవుతుంది. 2023 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ గెలుపుకై జాల నరసింహారెడ్డి సోదరులు దేవరకొండలో మకాం వేసి రాత్రి, పగలు తేడాలేకుండా పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్క నాయకుడిని, కార్యకర్తలను కలుపుకోని వెళ్ళి నియోజకవర్గంలో పార్టీ గెలుపుకు ఎంతో కృషి చేశారు. పేద ప్రజలు ఆపదలో ఉన్నారంటే జాల సోదరులకు తెలిసిన వెంటనే పేద ప్రజల ముందుండి వారి సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల గుండెల్లో నిలిచిపోయారు. దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ జాల నర్సింహారెడ్డిల మధ్య సన్నిహిత సంభందాలు కలిగి ఉండి వీరిద్దరు ఒకరి మాటను ఒకరు తీసివేయకుండా ప్రతి పనిలో ఇద్దరు కలిసి ముందుండి కార్యక్రమాలను నిర్వహిస్తుంటారు. మండంలోని గ్రామాలలో మంచి నీటి ఉన్న తరుణంలో తమ సొంత నిధులు వెచ్చించి మరి ప్రజల దాహార్తిని తీర్చారు. గ్రామాలలో ఎంతో మంది పేద విద్యార్థులను పాఠశాలలకు పంపి వారి చదువుకు కావాల్సిన సహాయ సహకారాలను అందిస్తున్నారు. కరోన సమయంలో పేదలకు అండగా ఉంటూ వారికి నిత్యవరసరాలు అందజేయడం జరిగింది. జాల నర్సింహారెడ్డి సమస్యల వద్దకు వెళ్ళాడంటే అక్కడ సమస్య పరిష్కారం అవుతుందని ప్రజల ధీమా. ఆడ పిల్లల పెండ్లీలు, గుడి నిర్మాణాలు ఇలా ప్రతి ఒక్క దాంట్లో జాల బ్రదర్స్ సహాయ సహాకారాలు ఉంటాయి. నియోజకవర్గం నుండి జెడ్పిచైర్మన్‌గా జాల నర్సింహారెడ్డికి ఇవ్వాలని ఆయన అనుచరులు, ఆయన అభిమానులు అనుకుంటున్నారు.

## కాంగ్రెస్, బిజెపి, బిఆర్‌ఎస్‌కు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదు

**ప్రజాపక్షం/వలిగొండ :** భువనగిరి పార్లమెంటులో ప్రజలను ఓట్లు అడిగే నైతిక హక్కు కాంగ్రెస్ బిజెపి టిఆర్‌ఎస్ పార్టీలకు లేదని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చేరుపల్లి సీతారాములు అన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో మండల పర్యటనలో భాగంగా వలిగొండ మండల కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం లో సిపిఎం అనేక ప్రజా పోరాటాలను నిర్వహించిందని, సిపిఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న జహంగీర్ ఈ ప్రాంతంలో ఉన్న మూసి జల కాలుష్యం అరికట్టాలని జిల్లా వ్యాప్తంగా 10 రోజులపాటు బస్సు యాత్ర స్థానిక పరిశ్రమలలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ జిల్లా వ్యాప్తంగా నెలకొన్న స్థానిక సమస్యలు పరిష్కారం కోసం 1000 కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించారని, అనేక ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించారని అన్నారు. సిపిఎం అభ్యర్థి జహంగీర్‌ను ప్రజలందరూ ఆదరించి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, తీగల సాగర్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య, కొండమడుగు నరసింహ, తప్పెట్ల స్కైలాబ్ బాబు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దోనూరు నర్సిరెడ్డి, దాసరి పాండు, సిపిఎం మండల కార్యదర్శి సిరిఫంగి స్వామి, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, మెరుగు వెంకటేశం తదితర నాయకులు పాల్గొన్నారు.

## సిపిఎం అభ్యర్థిని గెలిపించండి

**ప్రజాపక్షం/నాంపల్లి :** పార్లమెంట్ ఎన్నికల్లో కులాల పేర మతాల పేర ఓట్లు అడుగుతూ ప్రజలను చీల్చే కుట్రలకు పాల్పడుతున్న పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మహ్మదాపురం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ త్యాగాల చరిత్ర కలిగిన సిపిఎం అభ్యర్థి ఎండి. జహంగీర్ సుత్తికొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. రాష్ట్రంలో కమ్యూనిస్టులు వామపక్షాలు ఐక్యంగా కలిసి ముందుకు పోయినప్పుడే ప్రజల సమస్యల పరిష్కారం జరుగుతుందని తెలిపారు. ప్రచార కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్, నాయకులు కర్నే వెంకన్న, లక్ష్మయ్య, ముకేష్, వెంకటయ్య, యాదగిరి, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గ ఆలయంలో 'మల్లన్న' పూజలు



**ప్రజాపక్షం/చిట్యాల :** నల్లగొండ, ఖమ్మం, మహబూబ్ నగర్ గ్రాడ్యుయేషన్ శాసనమండలి కాంగ్రెస్ అభ్యర్థి చింతపండు నవీన్‌కుమార్ అలియాస్ తీన్మార్ మల్లన్న నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలోని కనకదుర్గ ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంఎల్‌సి స్థానానికి నల్లగొండకు వెలుతూ మార్గమధ్యలో అమ్మవారి పూజలు నిర్వహించి ఆశీస్సులు తీసుకున్నారు. పూజల అనంతరం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంతో కలిసి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి నామినేషన్ వేయడానికి ర్యాలీగా నల్లగొండకు తరలి వెళ్ళారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి మల్లన్నకు భారీ స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో డిసిసి నాయకులు పోకల దేవదాసు, మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మి నర్సింహ్మా, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ కాటం వెంకటేశం, పట్టణ అధ్యక్షులు జడల చినమల్లయ్య, కౌన్సిలర్లు రెమిడాల లింగస్వామి, కోనేటి కృష్ణ, నాయకులు ఎద్దులపురి కృష్ణ, షేక్ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## హాకీ వేసవి శిక్షణా శిబిరం ప్రారంభం



**ప్రజాపక్షం/చిట్యాల :** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని తెలంగాణ క్రీడ ప్రాంగణంలో హాకీ క్రీడ వేసవి శిక్షణా శిబిరం శుక్రవారం ప్రారంభమైంది. నల్లగొండ జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో ఈ శిక్షణా శిబిరాలు కొనసాగనున్నాయి. నేటి నుండి ఈ నెల 31 వరకు క్రీడాకారులకు ఉచిత శిక్షణను ఇవ్వనున్నారు. శిబిరాన్ని హాకీ క్రీడాకారులు కొండ పరమేష్, గంగాపురం రాములు ప్రారంభించి మాట్లాడుతూ ఆసక్తి గల క్రీడాకారులు శిబిరానికి వచ్చి తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. హాకీ క్రీడలోని మెలుకువలను నేర్చుకోవడానికి ఈ శిబిరం ఉపయోగపడుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎలుగు చంద్రశేఖర్, ఉయ్యాల లింగస్వామి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మనిషి పార్లమెంట్‌కు వెళ్ళాలి

**ప్రజాపక్షం/చిట్యాల :** అను నిత్యం ప్రజల మధ్య ఉండే సిపిఎం పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ పార్లమెంట్‌కు వెళ్ళాల్సిన అవసరం ఉందని ఆ పార్టీ కమిటి సభ్యురాలు అరుణ జ్యోతి అన్నారు. నల్లగొండ జిల్లా ఉరుమడ్ల గ్రామంలో శుక్రవారం రోజున ఉపాధి హామీ కూలీలను కలిసి ఓట్లను అభ్యర్ధించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గవర్నర్‌లను అడ్డుపెట్టుకుని ప్రతిపక్ష రాష్ట్ర ప్రభుత్వాల నాయకుల పైకి ఈడి, సిబిఐ, ఐటి వంటి సంస్థలను ఉసిగొలుపుతుందని విమర్శించారు. జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వాన్ని ఈ ఎన్నికల ద్వారా చరమగీతం పాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటి సభ్యురాలు జిట్ట సరోజ, నాయకులు ఐతరాజు నర్సింహ్మా, బెలిజ మల్లయ్య, కూరుపాటి లింగయ్య, జనపాల సుగుణమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సమసమాజ స్థాపన కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపిద్దాం



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా రెడ్డి నాయక్ తండా, మిషన్ తండాలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ మాజీ డిసిసి జనరల్ సెక్రెటరీ గోధ శ్రీనివాస్ గౌడ్, జిల్లా మాజీ కార్యదర్శి మాజీ సర్పంచ్ చిన్నం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబీసీ సెల్ మాజీ అధ్యక్షులు గోద రాహుల్ గౌడ్, భూక్య చక్ర ఇస్లావత్ నంద రమావత్ గోపా, మాజీ సర్పంచ్ భూక్య లింగ, భూక్య గురు సింగ్ నాయక్, కొంతం సత్తిరెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ బొల్లెపల్లి బొల్లాపల్లి గౌడ సంఘం అధ్యక్షుడు గోదా సాయిల్ గౌడ్, పూసల సంఘం మండల అధ్యక్షుడు పన్నీర్ యాదగిరి, గడ్డమీది స్వామి గౌడ్, షేక్ ఖలీల్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# ధర్మసమాజ్ అభ్యర్థి రోడ్ షోను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** ధర్మ సమాజ్ పార్టీ భువనగిరి పార్లమెంటు అభ్యర్థి కొంగరి లింగస్వామి రోడ్ షో కార్యక్రమానికి బిసి,ఎస్సి,ఎస్టి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ జిల్లా కన్వీనర్ నల్ల నరేందర్ కోరారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ శనివారం సాయంత్రం ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థి కొంగరి లింగస్వామి రోడ్ షో కార్యక్రమం చౌటుప్పల్ కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారథన్ మహారాజ్ ముఖ్య అతిథిగా పాల్గొననున్నట్లు తెలిపారు. బిసి,ఎస్సి,ఎస్టి ప్రజలను అధిక సంఖ్యలో చౌటుప్పల్‌కు తరలించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# రూ.21.87కోట్లు ఆస్తి పన్ను వసూలు

**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** మున్సిపాలిటీలో ఎర్లీ బర్డ్ పథకం కింద సుమారు రూ.2,51,87000 ఆస్తి పన్ను వసూలు అయినట్లు మున్సిపల్ కమీషనర్ ఎండి.యూసుఫ్ శుక్రవారం తెలిపారు. ఎర్లీ బర్డ్ కింద ఆస్తి పన్ను ముందుగా చెల్లిస్తే వడ్డీ రాయితీ ఉందని విస్తృత ప్రచార ఫ్లెక్సీలు కూడా ఏర్పాటు చేశామని అన్నారు. ఈ ఏడాది ఆస్తి పన్ను డిమాండ్ రూ.8,77,90,000 ఇందులో 25శాతం వరకు ఎర్లీ బర్డ్‌లో వచ్చిందన్నారు. ఇందులో 21,625 ఇండ్ల నుంచి రూ.3,43,45,000, గృహేతర భవనాలు 2,137 నుంచి రూ.3.10కోట్లు, మిశ్రమ భవనాలు 1,592 నుంచి రూ.1,93,99,000 కేంద్ర ప్రభుత్వ భవనాలు 155 నుంచి రూ.23.68లక్షలు, రాష్ట్ర ప్రభుత్వ భవనాలు 390 ఉండగా రూ.26.66లక్షలు, జనరల్ వసూళ్లు రూ.10.64లక్షలు వసూలయ్యాయన్నారు. ఆస్తి పన్ను మొండి బకాయిదారులపై దృష్టిసారిస్తామన్నారు. ఆయన వెంట రెవెన్యూ ఆఫీసర్ టి.కల్యాణి, ఆర్ఐలు రవి, రాకేష్‌లు ఉన్నారు.

# కాంగ్రెస్ నేతల ఆర్థిక సాయం



**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** మండలంలోని కాల్వపల్లి గ్రామానికి చెందిన కోట సైదులు గత వారం రోజుల క్రితం మరణించగా గ్రామ కాంగ్రెస్ నాయకులు రూ.6వేలను మృతుని కుటుంబసభ్యులకు శుక్రవారం అందచేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు, మాజీ సర్పంచ్ జంగిలి లింగయ్యయాదవ్, నాయకులు ప్రతాప్‌సింగ్, వీరేపల్లి రామకృష్ణరావు, సైదులు, లింగయ్య, దస్తగిరి, అంజయ్య, నగేష్, చింటూ, కృష్ణ, ప్రశాంత్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# యువతను మోసం చేస్తున్న బిజెపిని ఓడించాలి



**ప్రజాపక్షం/డిండి :** డిండి మండల కేంద్రంలోని సిపిఐ ప్రజా భవన్లో నిర్వహించిన అఖిల భారత యువజన సమాఖ్య ఆవిర్భావ వేడుకలకు ముఖ్య అతిధిగా విచ్చేసి జెండాను ఆవిష్కరించిన ఏఐవైఎఫ్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం యువతను మోసం చేస్తుందని మండిపడ్డారు. అధికారంలోకి రాకముందుకు ప్రతి సంవత్సరం యువతకు రెండు కోట్ల ఉద్యోగాల నోటిఫికేషన్లు ఇస్తామని యువతను నమ్మించి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి సంవత్సరం ఇస్తామన్న రెండు కోట్ల ఉద్యోగాలు ఇవ్వకుండా యువతను మోసం చేశారని అన్నారు. దేశంలో ఉన్నటువంటి ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్లకు అప్పనంగా అప్పజెప్పి ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ దేశంలోని యువత జీవితాలతో చెలగాటం అడుతున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని అన్నారు. దేశంలో ఒక యువతనే కాదు ప్రపంచ దేశాలకు మన దేశ గౌరవాన్ని మరియు గొప్పతనాన్ని చాటి చెప్పున్న ఇండియన్ రెజ్లర్లను గోరంగా అవమానించిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని క్షమించకూడదని రైతులను మరియు కార్మికులను మోసంచేస్తూ ఒక నియంతలా పరిపాలన చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ఓటు రూపంలో బుద్ధి చెప్పి ఇంటికి సాగనంపాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ దేవరకొండ డివిజన్ అధ్యక్షులు సురిగి వినయ్‌కుమార్, ఏఐవైఎఫ్ నాయకులు ప్రవీణ్, సిద్దార్థ్, తిరుపతి, మాధవ్, సునీల్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ప్రజలకు సంక్షేమం



**ప్రజాపక్షం/కోదాడ :** కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ప్రజల సంక్షేమ అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి అన్నారు. శుక్రవారం తెల్లవారుజామున పట్టణంలో నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డితో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.పట్టణంలోని కట్టుకొమ్మగూడెం రోడ్డులో మార్నింగ్ వాకింగ్‌కు వెళ్లేవారిని బాలుర ఉన్నత పాఠశాలలో క్రీడాకారులను, హుజూర్‌నగర్ రోడ్డులోని జగ్గుబాయ్ టీస్టాల్ వద్ద ఓటర్లతో కలిసి టీ తాగుతూ హస్తం గుర్తుకు ఓటు వేసి రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.టీస్టాల్ నిర్వాహకులు జగ్గుబాయ్‌ను ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, అభ్యర్థి రఘువీర్‌రెడ్డి టీ చాటా బాగుందంటూ అభినందించారు.అధికారంలో వచ్చిన తక్కువ సమయంలోనే ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీలలో ఐదు గ్యారెంటీలు అమలు చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో పిసిసి ప్రతినిధి సిహెచ్ లక్ష్మీ నారాయణరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, వంగవీటి రామారావు, సంపెట రవి, పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ ఏటుకూరి రామారావు, ప్రముఖ వ్యాపారులు ఉప్పలవంచు శ్రీనివాసరావు, సుందరి వెంకటేశ్వర్లు, గంధం యాదగిరి పాల్గొన్నారు.

# గిరిజనుల మద్దతు కాంగ్రెస్ పార్టీకే...




**ప్రజాపక్షం/దేవరకొండ :** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో లంబాడిల మద్దతు కాంగ్రెస్ పార్టీకే అని మాజీ ఎంఎల్‌సి రాములు నాయక్ అన్నారు. శుక్రవారం దేవరకొండలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన స్థానిక ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్‌తో కలిసి పాల్గొని మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా విస్తృతంగా ప్రచారం చేస్తూ కుందూరు రఘువీర్‌రెడ్డి ని గెలిపించి రాష్ట్రాన్ని దేశాన్ని అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. గత పదేళ్ళలో రాష్ట్రాన్ని పట్టిపిడించి అప్పులకుప్ప చేసిన కేసీఆర్ ప్రభుత్వాన్ని ఎలా కులగొట్టారో దేశాన్ని మతాల మధ్య కులాల మధ్య విభజిస్తూ విచ్చిన్నం చేసి దేశ ఆర్థిక వ్యవస్థను అదాని, అంబానిలకు అప్పజెప్పిన మోడీ ప్రభుత్వాన్ని పడగొట్టి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించుకోవాలని కోరారు. రాష్ట్రంలో 14 సీట్లు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని, పార్లమెంట్ ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ భూస్థాపితం అవ్వడం ఖాయం అని అన్నారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో వచ్చిన మెజార్టీ కంటే అధిక మొత్తంలో గిరిజన జాతీ ఏకపక్షంగా ఉండి నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈసమావేశంలో సిపిఐ గిరిజన విభాగం రాష్ట్ర కార్యదర్శి అంజయ్య, సిపిఎం రాష్ట్ర నేత శ్రీరాములు, ఎంపిటిసి బిక్కు, రాంసింగ్, లోచన్‌సింగ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# టెక్నో ఫెస్ట్‌లు నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలి




**ప్రజాపక్షం/కోదాడ:** టెక్నో ఫెస్ట్‌లు నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలని జెఎన్‌టియూ జగిత్యాల ప్రొఫెసర్ సురేష్‌కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన టెక్నో ఫెస్ట్‌లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి టెక్నో ఫెస్ట్‌ను ప్రారంభించి మాట్లాడారు.ఫెస్ట్‌లో భాగస్వాములైన విద్యార్థుల ప్రతిభా పాఠవాలు పెంపొందుతాయన్నారు.విద్యార్థుల శక్తి సామర్థ్యాలు పెరుగుతాయన్నారు.విద్యార్థులు పరిశోధనాత్మక రంగాలవైపు దృష్టి సారించాలన్నారు.కళాశాల ప్రిన్సిపల్ గాంధీ మాట్లాడుతూ నేడు కృత్రిమ మేధ, బిగ్ డేటా ఆటోమేషన్ వంటి అంశాలు నేటి సాంకేతికతను ప్రభావితం చేస్తున్నాయని విద్యార్థులు వీటిపై నైపుణ్యతను పెంచుకోవాలన్నారు.కళాశాల అకడమిక్ అడ్వైజర్ పోతుగంటి నాగేశ్వరరావు, డాక్టర్ సిహెచ్ నాగార్జునరావులు మాట్లాడుతూ కళాశాల యజమాన్యం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలన్నారు.ఉభయ రాష్ట్రాల పరిధిలో టెక్నో ఫెస్ట్ కోదాడలో నిర్వహించడం కిట్స్ కళాశాలకు గర్వకారణమన్నారు. కాగా కళాశాలలో నిర్వహించిన ఫెస్ట్‌కు ఉదయ రాష్ట్రాల నుండి వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థినులు భారీగా హాజరయ్యారు.టెక్నో ఫెస్ట్‌లో పేపర్ పోస్టర్ ప్రజంటేషన్, ప్రాజెక్ట ఎక్స్‌పో టెక్నికల్ క్విజ్ పోటీల్లో విద్యార్థినులు పాల్గొన్నారు.అనంతరం విద్యార్థినుల ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ఏవో కృష్ణారావు, టెక్నికల్ ఫెస్ట్ కన్వీనర్లు డాక్టర్ ఎం.డి ఎజాజ్, నరేష్‌రెడ్డి, హెచ్‌వోడీలు రమేష్, స్రవంతి, జనార్ధన్,అధ్యాపకులు,విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఎంఎల్ఏ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు



**ప్రజాపక్షం/చింతపల్లి :** మండల పరిధిలోని నెల్వలపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ నాయకులు గుర్రం జగన్ తన అనుచరులతో కలసి శుక్రవారం దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బాలునాయక్ జగన్‌కు కాంగ్రెస్ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఎంఎల్ఏ తెలిపారు. కాంగ్రెస్ పార్టీపై నమ్మకంతోనే పార్టీలోకి వలసలు పెరిగాయన్నారు. బిఆర్ఎస్ పార్టీ మునుగిపోయేనావ అని, ఆ పార్టీ త్వరలో కనుమరుగవడం ఖాయమన్నారు. దేశంలో బిజెపికి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయన్నారు. మతోన్మాదంతో మనుషులను విడగొట్టి, ఓట్ల రాజకీయం చేయడమే బిజెపి పని అని విమర్శించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంఎల్ఏ కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్‌ఖన్, ఆ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, నాయకులు లోకసాని కృష్ణయ్య, ముక్కమల్ల వెంకటయ్య, గున్‌రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కొర్ర రాంసింగ్ నాయక్, రమేష్, కిషన్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** నార్కట్‌పల్లి మండలంలోని అమ్మనబోలు హైస్కూల్లో 2001 2002 ఎస్ఎస్‌సి బ్యాచ్ పూర్వవిద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 22 సంవత్సరాల క్రితం నాటి మధుర స్మృతులను జ్ఞాపకం చేసుకుంటూ సంతోషంగా గడిపారు. ఆనాటి ఉపాధ్యాయులు వీరారెడ్డి, వల్లబ్, దొడ్డి యాదయ్య, సోమయ్య, భిక్షపతి, వెంకట్‌నారాయణ, వెంకట్ రాజు, రామ్‌రెడ్డి, హమీద్, నవీన్, భిక్షమాచారిలను ఘనంగా సన్మానించారు. పూర్వవిద్యార్థులు సురేందర్, మల్లేష్, గిరిరాజు, జగన్‌కుమార్, దశరథ, రమేష్, రవి, సైదులు, యాదగిరి, బాలకృష్ణ, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రానిక్ గూడ్స్ సరఫరా చేస్తున్న డిసిఎం సీజ్

**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** పార్లమెంట్ జనరల్ ఎలక్షన్ 2024 ఎలక్షన్స్ వాహనాల తనిఖీలో భాగంగా పట్టణ పరిధిలో జాతీయ రహదారి పై టిఎస్07 యు ఎన్ 3758 నెంబర్ గల డిసిఎంలో ఎటువంటి ఆధారాలు లేకుండా 103 ఏసిలు,రిఫ్రిజిరేటర్లు వంటి ఎలక్ట్రానిక్ గూడ్స్‌ను హైదరాబాదు నుండి నల్లగొండకు తరలిస్తుండగా నార్కట్ పల్లి ఎస్ఐ అంతిరెడ్డి తన సిబ్బందితో పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టుకున్న సరుకు విలువ రూ.23,25,430 ఉంటుందని, ఈ సరుకును నల్లగొండ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్‌కు తదుపరి చర్యల గురించి అప్పగించినట్లు తెలిపారు.

# రజక సంఘం ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం/వలిగొండ :** భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరిలో ఏర్పాటు చేసిన రజక ఆత్మీయ సమ్మేళనంలో వలిగొండ మండల రజక నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వలిగొండ రజక సంఘం మండల అధ్యక్షులు ఎలిమినేటి సత్యనారాయణ, వలిగొండ వైస్ ఎంపీపీ బాతరాజు ఉమాబాల నరసింహ, వలిగొండ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు గరిసె రవి, మైసోళ్ల లక్ష్మీ నరసింహ,యాదగిరి, ఎలిమినేటి సురేష్ , మైసోళ్ల వెంకటరమణ,ప్రవీణ్, వడ్డెబోయిన సత్యనారాయణ,సిరికొండ జాంగిర్, సాయిలు, యాదగిరి శంకరయ్య, నరేష్ ,వెంకటేష్, మధు, దినేష్ ,సంతోష్ ,సాయి తదితరులు పాల్గొన్నారు.